గంభీరావుపేట: బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ రోడ్‌షోకు తరలివెళ్తున్న గజసింగవరం మహిళలతో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్

వేములవాడ: పట్టణం నుంచి సిరిసిల్లలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ రోడ్‌షోకు తరలివెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు

గంభీరావుపేట: గోరంటాల నుంచి కేసీఆర్ సభకు తరలివెళ్తున్న జడ్పీటీసీ విజయ, గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు

కార్మిక క్షేత్రం గులాబీమయం

- బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ రోడ్‌షో సక్సెస్
- జిల్లా వ్యాప్తంగా అధిక సంఖ్యలో తరలివచ్చిన ప్రజలు
- మంగళ హారుతులతో అడుగడుగునా నీరాజనం
- అధినేత ప్రసంగంతో పార్టీ శ్రేణుల్లో జోష్

జిల్లా కేంద్రంలోని నేతన్న చౌరస్తాలో రోడ్‌షోకు హాజరైన ప్రజలకు అభివాదం చేస్తున్న బీఆర్ఎస్ అధినేత కేసీఆర్

లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నిర్వహించిన రోడ్‌షో గులాబీ దళంలో జోష్‌నింపింది. తమ అభిమాన నాయకుడిని చూసేందుకు జిల్లా నలుమూల నుంచి పెద్దఎత్తున ప్రజలు ఉప్పెనలా తరలిరావడంతో కార్మిక క్షేత్రం గులాబీమయమైంది. మహిళలు అడుగడుగునా మంగళహారుతులతో నీరాజనం పలుకగా, వేలాదిగా తరలివచ్చిన ప్రజలతో రోడ్‌షో విజయవంతమైంది.

రాజన్న సిరిసిల్ల, మే 10 (నమస్తే తెలంగాణ) సిరిసిల్ల టౌన్/తెలంగాణ చౌక్: బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ శుక్రవారం సాయంత్రం జిల్లా కేంద్రంలోని నేతన్న చౌక్‌లో నిర్వహించిన రోడ్‌షోకు జిల్లా వ్యాప్తంగా ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చారు. కేసీఆర్‌ను చూసేందుకు బంగ్లాలు, హోర్డింగ్‌లపైకి ఎక్కారు. గులాబీ దళపతి ప్రసంగం ప్రారంభించగానే పటాకులు కాల్చి అభిమానం చాటుకున్నారు. ఆయన మాట్లాడుతున్నంత సేపు సీఎం కేసీఆర్.. అంటూ నినదించారు. ఇక్కడ నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి, మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, టీపీటీడీసీ మాజీ చైర్మన్ గూడూరి ప్రవీణ్, వేములవాడ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు, మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి, నాయకుడు బొల్లి రామ్మోహన్, కౌన్సిలర్లు, ఎంపీపీలు, జడ్పీటీసీలంతా కలిసి జన సమీకరణ చేశారు.

గంభీరావుపేట నుంచి ఏడు వేల మంది..

గంభీరావుపేట, మే 10: గంభీరావుపేట మండలం నుంచి సుమారు 7వేల మంది కేసీఆర్ బాపు రోడ్‌షో కార్యక్రమానికి ఆయా వాహనాల్లో తరలి వెళ్లడం అభినందనీయమని నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు పేర్కొన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో కొండూరి మాట్లాడారు. మండలంలోని 21 గ్రామాలకు 72బస్సులు, 250ఆటోలు, 600బైకులు, 15 డీసీఎమ్‌లు ఏర్పాటు చేయగా, 7వేల మంది సమావేశానికి తరలిరావడంతో వారిలో ఉద్యమ స్ఫూర్తి కనిపిస్తున్నదన్నారు. అనంతరం రోడ్‌షోకు వెళ్తున్న వాహనాల ర్యాలీని కొండూరి ప్రారంభించారు. ఇక్కడ బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పాపాగారి వెంకటస్వామిగౌడ్, ఎంపీపీ వంగ కరుణ, జడ్పీటీసీ విజయ, సెస్ డైరెక్టర్ నారాయణ రావు, వైస్ ఎంపీపీ దోసల లత, నాయకులు కొమిరిశెట్టి లక్ష్మణ్, వంగ సురేందర్‌రెడ్డి, గంధ్యాడపు రాజు, దయాకర్‌రావు, గడ్డి హరీశ్, కమ్మరి రాజారాం, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, సింగిల్ విండో డైరెక్టర్లు, తదితరులు ఉన్నారు.

బస్సు యాత్రకు బాపులు

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ బస్సు యాత్ర శుక్రవారం జిల్లా కేంద్రంలోని నిర్వహించగా, మండలం నుంచి రైతులు అధిక సంఖ్యలో తరలివెళ్లారు. కేసీఆర్ బాపు సమావేశానికి సంప్రదాయ దుస్తులు ధరించి అన్నదాతలు తరలివెళ్లారు. పేద రైతుల కష్టాలు తెలిసిన వ్యక్తి కేసీఆర్ అని స్పష్టం చేశారు. అనంతరం జై కేసీఆర్.. జై తెలంగాణ.. అంటూ వారు నినదించారు.

సిరిసిల్ల రూరల్, మే 10: తంగళ్లపల్లి మండలంలోని 30గ్రామాల నుంచి ప్రజలు, నాయకులు రోడ్‌షోకు అధిక సంఖ్యలో తరలివెళ్లారు.రోడ్‌షో సక్సెస్ కావడంతో పార్టీ శ్రేణుల్లో జోష్ నింపింది. ఎంపీగా వినోద్‌కుమార్ భారీ మెజార్టీతో గెలువడం ఖాయమని ధీమా వ్యక్తం చేస్తున్నారు.

ముస్తాబాద్, మే 10: జిల్లా కేంద్రంలో గులాబీ బాస్ రోడ్‌షోకు అన్ని గ్రామాల నుంచి బీఆర్ఎస్ శ్రేణులు, అభిమానులు పెద్దఎత్తున వాహనాల్లో తరలివెళ్లారు. బోయినిపల్లి వినోద్‌కుమార్‌ను గెలిపించాలని కోరుతూ పలు గ్రామాల నుంచి నాయకులు అధిక సంఖ్యలో రోడ్‌షోకు హాజరయ్యారు.

రోడ్‌షోను సక్సెస్ చేద్దాం

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

గంభీరావుపేట, మే 10: తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ రోడ్‌షోకు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ పిలుపునిచ్చారు. గజసింగవరం గ్రామానికి శుక్రవారం వచ్చిన కేటీఆర్ సభకు తరలివెళ్తున్న గ్రామస్తులతో మాట్లాడారు. ఇంటింటి నుంచి అందరూ ఉద్యమ స్ఫూర్తితో తరలివచ్చి కేసీఆర్ రోడ్‌షోను విజయవంతం చేయాలన్నారు. అలాగే కరీంనగర్ ఎంపీగా వినోదన్నను భారీ మెజార్టీతో గెలిపించుకుందామని కోరారు. ఉద్యమకారుడు, విద్యావంతుడు, న్యాయవాది అయిన వినోద్‌కుమార్‌ను పార్లమెంట్‌కు పంపించి.. ఈ ప్రాంతాన్ని అన్నింటా అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు. ఇక్కడ నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, తదితరులు ఉన్నారు.

వేములవాడ, మే 10: పట్టణం నుంచి కార్యకర్తలు, నాయకులు అధిక సంఖ్యలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ రోడ్‌షోకు తరలివెళ్లారు. ఇక్కడ మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి, పీఏసీఎస్ చైర్మన్ ఏనుగు తిరుపతిరెడ్డి, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి కందుల క్రాంతికుమార్, కౌన్సిలర్లు నిమ్మశెట్టి విజయ్, మారం కుమార్, జోగిని శంకర్, సిరిగిరి రామచందర్, గోలి మహేశ్, నాయకులు కుమ్మరి శ్రీనివాస్, నీలం శేఖర్, కొండ కనకయ్య, కొండ నర్సయ్య, వెంగళ శ్రీకాంత్ గౌడ్, అక్రమ్‌పాషా, వాసాల శ్రీనివాస్, అంజద్‌పాషా, సయ్యద్‌బాబా ఉన్నారు.

గంభీరావుపేట: మండల కేంద్రం నుంచి రోడ్‌షోకు తరలివెళ్తున్న రైతులు

ముస్తాబాద్: గన్నెవానిపల్లె నుంచి సిరిసిల్లకు తరలివెళ్తున్న నాయకులు

జిల్లా కేంద్రంలో పార్టీ శ్రేణులతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

వెంకటమ్మ-రంగరావు చిత్రపటాన్ని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు అందజేస్తున్న నాయకులు

పలుకరిస్తూ.. సమస్యలు వింటూ..

- కాసేపు వెంకట్రావ్‌పల్లిలో ఆగిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్

బోయినపల్లి, మే 10: ప్రజల సమస్యలు వింటూ.. అందరినీ పలుకరిస్తూ బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ రోడ్‌షో చేపట్టారు. లోక్‌సభ ఎన్నికల్లో భాగంగా శుక్రవారం ఆయన బస్సు ద్వారా కరీంనగర్ నుంచి సిరిసిల్లలో రోడ్‌షోకు బయలుదేరారు. మార్గమధ్యంలో బోయినపల్లి మండలం వెంకట్రావ్‌పల్లిలో రాజయ్య హోటల్ వద్ద కాసేపు ఆగారు. పార్టీ శ్రేణులు, ప్రజలతో కలిసి మిర్చిలు తిని టీ తాగారు. అక్కడికి రైతులు, ప్రజలు చేరుకుని వారి సమస్యలు అధినేతకు చెప్పుకొన్నారు. సాగునీరు.. విద్యుత్ సరఫరా లేవని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో గ్రామస్తులు, నాయకులు, కార్యకర్తలు కేసీఆర్‌తో సెల్ఫీలు దిగడానికి పోటీపడ్డారు. వెంకట్రావ్‌పల్లికి సాయంత్రం 5.38 గంటలకు చేరుకోగా, 6.20కి మళ్లీ బస్సులో బయలుదేరారు. వెంకట్రావ్‌పల్లి అనంతరం అత్తగారి ఊరు అయిన కొదురుపాకలో మహిళలు పూలు చల్లి స్వాగతం పలికారు. అప్పటికే సిరిసిల్లలో రోడ్‌షోకు సమయం అవుతుండగా వెళ్లిపోయారు. కొదురుపాక చెక్‌పోస్టు అధికారులు వాహనాన్ని తనిఖీ చేయగా, వారికి సహకరించారు. ఇక్కడ కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ఉన్నారు.

వెంకట్రావ్‌పల్లిలోని ఓ హోటల్‌లో మిర్చిలు తింటూ గ్రామస్తులతో మాట్లాడుతున్న బీఆర్ఎస్ అధినేత కేసీఆర్

ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించాలి

కలెక్టరేట్, మే 10: లోక్‌సభ ఎన్నికలను జిల్లాలో పకడ్బందీగా నిర్వహించాలని కరీంనగర్ పార్లమెంట్ ఎన్నికల సాధారణ పరిశీలకుడు అమిత్ కటారియా పేర్కొన్నారు. శుక్రవారం తంగళ్లపల్లి మండలంలోని నేరెళ్లలోని పోలింగ్ కేంద్రాలు, సిరిసిల్ల జూనియర్ కళాశాల, వేములవాడ జడ్పీ పాఠశాలలో ఏర్పాటు చేసిన ఈవీఎం యంత్రాల స్ట్రాంగ్ రూమ్‌ను జిల్లా ఎన్నికల అధికారి అనురాగ్ జయంతితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో గత పార్లమెంట్ ఎన్నికలతో పోలిస్తే ఈసారి పోలింగ్ శాతం పెంచేందుకు అధికారులు కృషి చేయాలని తెలిపారు. వేసవిని దృష్టిలో ఉంచుకుని పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లుకు మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. ఎన్నికల నిర్వహణకు చేస్తున్న ఏర్పాట్లను జిల్లా ఎన్నికల అధికారి అనురాగ్ జయంతి వివరించారు. ఇక్కడ అదనపు కలెక్టర్ పూజారి గౌతమి, ఆర్డీవోలు రమేశ్, రాజేశ్వర్, డీపీఆర్వో శ్రీధర్, తదితరులు ఉన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

RECRUITMENT

★Pen, Pencil Company, Educated, Unemployed Girls/Boys, Male/Female, House Wife Earn 24500-64500 Packing Work at Home 9034548725, 9728230253 NT-3277

CHANGE OF NAME

★I, PALLIKONDA SOUNDARYA, R/o. 1-106/9, KUMMARIPELLI, RAIKAL, JAGITYAL, TS. Changed My Name As ALUGOTTU PAVANI W/o. ALUGOTTU RAJASHEKAR NT-327821

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

Cell: 91827 77571
91827 77194

వినోదన్నకే పట్టంకట్టండి

- ఊరూరా బీఆర్ఎస్ శ్రేణుల విస్తృత ప్రచారం
- కారు గుర్తుకే ఓటేయాలని ఇంటింటా ఓట్ల అభ్యర్థన

రుద్రంగి: వినోద్‌కుమార్‌కు మద్దతుగా ప్రచారం చేస్తున్న ఎంపీపీ, నాయకులు

వేములవాడ, మే10: పట్టణంలోని సుభాష్‌నగర్, ఉప్పుగడ్డ వీధి, దానిమ్మ తోట మసీదుల వద్ద బీఆర్ఎస్ నాయకులు కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వినోద్‌కుమార్ మద్దతుగా ప్రచారం చేశారు. ఇక్కడ ముస్లిం మైనార్టీ కమిటీ పట్టణాధ్యక్షుడు అక్రమ్ పాషా, నాయకులు రామతీర్థపు రాజు, అంజద్ పాషా, సయ్యద్ బాబా, కొండ కనకయ్య, వెంగళ శ్రీకాంత్‌గౌడ్, ప్రేమ్‌చారి, పోతు అనిల్, మహేందర్‌యాదవ్, శేఖర్, వేణు, దేవేందర్, నవీన్, నరేశ్ ఉన్నారు.

రుద్రంగి, మే 10: మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం చేశారు. కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. ఇక్కడ ఎంపీపీ గంగం స్వరూపారాణి, నాయకులు గంగం మహేశ్, మాడిశెట్టి ఆనందం, దుబ్బ రవి, అజయ్, కొడగంటి శ్యామ్, సుమన్, మనిదీప్ ఉన్నారు.

ఇల్లంతకుంట, మే 10: పలు గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఈజీఎస్ కూలీల వద్దకు వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. వినోద్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపిస్తే ఈ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేసారన్నారు. ఇక్కడ కిషన్‌రెడ్డి, మీసరగండ్ల అనిల్, బాబు, శ్రీనివాస్, భాగయ్య, సాదుల్, రఘు ఉన్నారు.

వేములవాడ రూరల్, మే 10: మల్లారం, ఫాజుల్‌నగర్, అనుపురం, నూకలమర్రి, నమిలిగుండుపల్లి గ్రామాల్లో వినోద్‌కుమార్ మద్దతుగా బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారంతోపాటు ఉపాధి కూలీల వద్దకు వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. ఇక్కడ సీనియర్ నాయకుడు ఏనుగు మనోహర్‌రెడ్డి, మండలాధ్యక్షుడు గొస్కుల రవి, సెస్ డైరెక్టర్ ఆకుల దేవరాజం, నాయకులు ఏశ తిరుపతి, గడ్డం హన్మాండ్లు, మల్లారం తిరుపతి, పండుగ తిరుపతి, అంజయ్య, దేవరాజు, అంజి, ప్రవీణ్, ఉన్నారు.

చందుర్తి, మే 10: మండల కేంద్రంతోపాటు అనంతపల్లి, మర్రిగడ్డ, రామారావుపల్లి గ్రామాల్లో వినోద్‌కుమార్‌కు మద్దతుగా బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం చేశారు. ఇక్కడ చిలుక పెంటయ్య, మెరుపుల పరశురాములు, ఐతం శ్రీనివాస్, గ్రామాధ్యక్షుడు అనంతల మోహన్, దమ్మ ఆనంద్, కర్ణాకర్‌రావు, బాల్‌రెడ్డి, అనిల్ ఉన్నారు.

వినోద్‌కుమార్ గెలుపు ఖాయం

బోయినపల్లి, మే 10: కరీంనగర్ ఎంపీగా బీఆర్ఎస్ అభ్యర్థి వినోద్‌కుమార్ గెలుపు ఖాయమని మాజీ ఎమ్మెల్సీ చెన్నాడి సుధాకర్‌రావు పేర్కొన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇంతకుముందు జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో యువత బీజేపీ వైపు ఆకర్షితులై.. ఆ పార్టీకి ఓటేశారన్నారు. కానీ గడిచిన ఐదేండ్లలో కరీంనగర్ పార్లమెంట్ ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదన్న విషయం వారికి అర్థమైందన్నారు. ముఖ్యంగా ప్రజా సమస్యలపై పార్లమెంట్‌లో మాట్లాడే నాయకత్వం లేకుండా పోయిందని చెప్పారు. విశేష అనుభవం కలిగిన బోయినల్లి వినోద్‌కుమార్‌కు ఇప్పుడు ప్రజాదరణ ఉన్నదన్నారు. పార్లమెంట్‌లో మన అవసరం ఎంత మేరకు ఉన్నదో అని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సైతం బస్సు యాత్ర చేసి ప్రజలందరికీ వివరించి చెప్పారన్నారు. ప్రజలు కూడా చైతన్యవంతులై బీఆర్ఎస్‌కు పట్టంకట్టేందుకు సిద్ధమైనట్లు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేసే నాయకుడు వినోద్‌కుమార్‌కే అండగా ఉండాలన్నారు. అదే విధంగా చెన్నాడి కుటుంబం కోరెంలో లక్షాలాది రూపాయలతో అభివృద్ధి పనులు చేసి గ్రామాభివృద్ధికి కృషిచేసిందని తెలిపారు.

విద్యావేత్త, ఉద్యమకారుడైన బోయినపల్లి వినోద్‌కుమార్‌కే కరీంనగర్ ఎంపీగా పట్టంకడుదామని బీఆర్ఎస్ శ్రేణులు పిలుపునిచ్చారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం పార్టీ అభ్యర్థి వినోద్‌కుమార్‌కు మద్దతుగా ఊరూరా ప్రచారం చేశారు. కారు గుర్తుకే ఓటేసి వినోద్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుందామని ఇంటింటా ఓట్లు అభ్యర్థించారు.

వేములవాడ/వేములవాడ రూరల్: ఉప్పుగడ్డ వీధి, మల్లారంలో ప్రచారం చేస్తున్న ఏనుగు మనోహర్‌రెడ్డి, నాయకులు

అధైర్యపడొద్దు.. అండగా ఉంటాం

నారాయణపూర్‌లోని ఎల్లమ్మ ఆలయంలో పూజలు చేస్తున్న మాజీ మంత్రి కేటీఆర్

- బాధిత కుటుంబాలకు మాజీ మంత్రి కేటీఆర్ భరోసా
- యువకులకు కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానం

ఎల్లారెడ్డిపేట (వీర్నపల్లి), మే 10: అధైర్యపడొద్దు.. అన్నివిధాలా అండగా ఉంటామని బాధిత కుటుంబ సభ్యులకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ భరోసానిచ్చారు. ఎల్లారెడ్డిపేట మండలం గొల్లపల్లిలో బీఆర్ఎస్ నాయకులు అందె సురేశ్ తల్లి రామవ్వ, పెంజర్ల నారాయణ తండ్రి నాంపెల్లి ఇటీవల మృతి చెందగా, బాధిత కుటుంబ సభ్యులను శుక్రవారం కేటీఆర్ పరామర్శించారు. రామవ్వ, నాంపెల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి మృతికి కారణాలు అడిగి తెలుసుకున్నారు. తర్వాత స్వెరోస్, బీఎస్పీకి చెందిన 20మంది యువకులకు గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. ఇక్కడ జడ్పీటీసీ చీటి లక్ష్మణ్‌రావు, పీఏసీఎస్ చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వర్స కృష్ణహరి, ఏఎంసీ మాజీ చైర్మన్ కొండ రమేశ్‌గౌడ్, మండల కో ఆప్షన్ సభ్యుడు జబ్బార్, నాయకులు తీగల ప్రకాశ్‌గౌడ్, పాశం దేవారెడ్డి, ల్యాగల శ్రీనివాస్‌రెడ్డి, దేవయ్య ఉన్నారు.

ఎల్లమ్మ ఆలయంలో పూజలు

అంతకుముందు నారాయణపూర్‌లోని ఎల్లమ్మ ఆలయాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దర్శించుకున్నారు. ఇటీవల ఆలయంలో సిద్ధోగం వేడుకలు జరుగగా, రామన్న ప్రత్యేక పూజలు చేశారు. గౌడ సంఘం సభ్యులు ఆయనను సన్మానించారు. ఇక్కడ బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, సంఘ సభ్యులు లింగల నర్సయ్య, లింగాల రాజు, పల్లె రాజు, దేవరాజు, బాలాగౌడ్, మజీద్, నరేందర్ ఉన్నారు.

తాడూరు మాజీ సర్పంచ్‌కు పరామర్శ

సిరిసిల్ల రూరల్, మే 10: తంగళ్లపల్లి మండలం తాడూరు మాజీ సర్పంచ్ సురభి సరిత-నవీన్‌రావును మాజీ మంత్రి కేటీఆర్ పరామర్శించారు. నవీన్‌రావు తండ్రి మృతి చెందగా, శుక్రవారం వారి నివాసానికి వెళ్లి పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, మండలాధ్యక్షుడు గజ్జి భీంకార్ రాజన్న, సింగిల్‌విండో చైర్మన్ బండి దేవదాస్‌గౌడ్, ఎంపీటీసీ ములిగే దుర్గాప్రసాద్, మీరాల భాస్కర్‌యాదవ్ ఉన్నారు.

ఎన్నికల నిర్వహణకు సహకరించాలి: ఎస్పీ

కోనరావుపేట, మే 10: లోక్‌సభ ఎన్నికలు సజావుగా జరిగేలా ప్రతిఒక్కరూ సహకరించాలని ఎస్పీ అఖిల్ మహాజన్ కోరారు. మండలంలోని క్రిటికల్, నార్మల్ పోలింగ్ కేంద్రాలను శుక్రవారం ఆయన తనిఖీ చేసి, మాట్లాడారు. సోషల్ మీడియా వేదికగా విద్వేషపూరిత సందేశాలతో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిర్ణీత సమయం కన్నా ముందే పోలింగ్ కేంద్రాలకు చేరుకొని ధైర్యంగా ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు.క్రిటికల్, నార్మల్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. ఆయన వెంట చందుర్తి సీఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ ఆంజనేయులు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

కొదురుపాక చెక్ పోస్టు తనిఖీ

బోయినపల్లి, మే 10: వేములవాడ-కరీంనగర్ వైపు వెళ్తున్న వాహనాలను కొదురుపాక చెక్‌పోస్టు వద్ద సిబ్బందితో కలిసి ఎస్పీ అఖిల్ మహాజన్ శుక్రవారం తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఎన్నికల నిబంధనల ప్రకారం వాహనాల్లో డబ్బు, మద్యం సరఫరా చేయవద్దన్నారు. ఎన్నికల నిబంధనలకు వ్యతిరేకంగా పని చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా రాజకీయ పార్టీలు సహకరించాలని కోరారు. అలాగే సాయంత్రం వేళలో కొదురుపాకలో ఓటర్లతో ఎన్నికల ప్రవర్తన నియమావళిపై సమావేశం నిర్వహించి ఓటు ఆవశ్యకతపై వివరించారు. ఆయన వెంట రూరల్ సీఐ శ్రీనివాస్, ఎస్ఐ పృథ్వీధర్‌గౌడ్ ఉన్నారు.

అధికారులు సిద్ధంగా ఉండాలి

తెలంగాణ చౌక్, మే 10: లోక్‌సభ ఎన్నికల నిర్వహణకు పోలీస్ అధికారులు, సిబ్బంది సిద్ధంగా ఉండాలని ఎస్పీ అఖిల్ మహాజన్ సూచించారు. ఈ మేరకు శుక్రవారం జిల్లా కేంద్రంలో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలో ఎన్నికలు శాంతియుత వాతావరణంలో నిర్వహించడానికి 1,500మంది జిల్లా, కేంద్ర పోలీస్ బలగాలతో పటిష్ట బందోబస్తు కల్పించనున్నట్లు పేర్కొన్నారు. ఇక్కడ ట్రైనీ ఎస్పీ రాహుల్‌రెడ్డి, ఏఎస్పీ చంద్రయ్య, డీఎస్పీలు చంద్రశేఖర్‌రెడ్డి, నాగేంద్రాచారి, మురళీకృష్ణ, సర్వర్, సీఐలు, ఎస్ఐలు ఉన్నారు.

బోయినపల్లి: కొదురుపాక చెక్‌పోస్టు వద్ద వాహనాల తనిఖీని పరిశీలిస్తున్న ఎస్పీ

ఓటింగ్ శాతాన్ని నమోదు చేయాలి

కలెక్టరేట్, మే 10: సీఈవో తెలంగాణ రూపొందించిన నూతన యాప్‌లో ఓటింగ్ శాతాన్ని నమోదు చేయాలని అదనపు కలెక్టర్ భీమ్యానాయక్ సూచించారు. శుక్రవారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సెక్టార్ ఆఫీసర్స్‌కు సీఈవో తెలంగాణ రూపొందించిన టీ-టీయారా యాప్ డౌన్‌లోడ్ విధానం, వివరాలు నమోదు చేసే పద్ధతిపై వివరించారు. అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, సెక్టార్‌ఆఫీసర్స్ పోలింగ్ కేంద్రాల్లో ఎంత ఓటింగ్ శాతం నమోదు అయిందో తెలుసుకొని, దానిలో అప్‌లోడ్ చేయాలన్నారు. యాప్ వినియోగం, వివరాల నమోదు, మిగతా అంశాలను నోడల్ అధికారి మొహమ్మద్ రఫీ తెలిపారు. సెక్టార్ ఆఫీసర్స్ సందేహాలను నివృత్తి చేశారు. ఇక్కడ ఆర్డీవో రాజేశ్వర్, సీపీవో శ్రీనివాసాచారి ఉన్నారు.

ఎంఈవో సస్పెన్షన్

ఇల్లంతకుంట, మే 9: ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన కారణంగా మండల విద్యాధికారి బన్నాజిని సస్పెండ్ చేస్తూ ఎన్నికల కమిషన్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. వారం క్రితం మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం జరుగగా, ఎంఈవో హాజరయ్యారు. పదో తరగతి ఫలితాల్లో మండల విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించడంతో ఆయనను ఎంపీపీ వెంకటరమణారెడ్డి సన్మానించారు. ఈ విషయంపై ఒకరు ఫిర్యాదు చేయగా, ఎంఈవోను సస్పెండ్ చేస్తూ ఎన్నికల కమిషన్ ఉత్తర్వులు జారీ చేసింది.

వైద్య శిబిరం పరిశీలన

ఇల్లంతకుంట, మే 10: గాలిపెల్లిలోని పల్లె దవాఖానలో దంత వైద్య శిబిరాన్ని డీఎంహెచ్‌వో సుమన్‌మోహన్‌రావు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దంతసమస్యలతో బాధపడుతున్న వారు శిబిరానికి హాజరుకావాలన్నారు. శిబిరంలో 70మందికి చికిత్స అందించారని, అవసరమైన వారికి జిల్లా దవాఖానకు రెఫర్ చేసినట్లు తెలిపారు. ఇక్కడ డిప్యూటీ డీఎంహెచ్‌వో వసంతరావు, ప్రోగ్రాం ఆఫీసర్ నయీం, దంత వైద్యురాలు సారా, పల్లె దవాఖాన వైద్యుడు కట్ట రమేశ్ ఉన్నారు.